
10

కార్యకర్తల నిర్ణయం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 18 అక్టోబర్ 2025 | ■ 13 పేజీలు



12



# ఆదివాసీ గూడేల్లో గుస్సాడీ సందడి

■ ఇంద్రవెల్లి, ప్రభాతసమాచారం

■ బలిదానంతో దండారి మొదలు ■ ప్రత్యేక వేషాధారణలు ■ ఏత్మాసూర్ దేవతలకు పూజలు ■ గుడిరేవు వద్ద పద్మల్‌పూరీ కాకో ఆలయం

■ భోగి పూజలతో గోండు గూడేల్లో గుస్సాడీల వేడుక ■ ఇంద్రాదేవికి ప్రత్యేక పూజలు ■ ఇతర గ్రామాల గుస్సాడీలకు అతిథ్యం

■ గుస్సాడీ వేషాలు.. థింసా నృత్యాలు ■ నువ్వుల నూనెతో పూజలు ■ కొలబోడితో దండారి ముగింపు ■ ఆదివాసీ గోండు గిరిజనుల పవిత్రమైన పండగ

ఆదివాసీల జిల్లాగా పేరుపొందిన ఆదిలాబాద్ జిల్లాలో అడవి బిడ్డల సంస్కృతి సంప్రదాయాలు అందరికన్నా భిన్నంగా ఉంటాయి. ప్రతి ఏటా దీపావళి సందర్భంగా ఆదివాసీ గ్రామాల్లో దండారీ ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దీపావళికి 8 రోజుల ముందు అన్ని గోండు, కొలాం గూడేలలో దండారీ ఉత్సవాలను పురస్కరించుకొని తమ గ్రామ పటేల్ ఇంటి ఆవరణలో రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య అలంకరణలు చేసి ముస్తాబు చేస్తారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీలు ఏత్మాసూర్ పేన్ దేవతలకు భోగి పూజలు నిర్వహించి దండారీ ఉత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని డోంగర్ గావ్ గ్రామంలో ఏత్మసూర్ పేన్ దేవతలను పటేల్ ఇంటి ఆవరణలో గుస్సాడీ టోపీలు, కోడాంగ్, డోల్, పెప్రే, సన్నాయిలు, తుడుం, డప్పులు, పాయిలీ, తబలాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుస్సాడీలకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి,మొక్కులు చెల్లించుకున్నారు. ఊరిలోని చిన్న పెద్ద తేడాలు లేకుండా అందరూ ఉపవాసాలను పాటించారు. దండారీ ఉత్సవాలను దీపావళి తర్వాత 3రోజుల వరకు నిర్వహించి, కొలబోడి ప్రత్యేక పూజలతో ముగింపు పలుకుతారు.

వివరాలు13 కుమ్రం సూరుకు నివాళులర్పిస్తున్న ఐటీడీఏ పీవో



# పోరాటయోధుడు సూరు

■ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ■ ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

■ కొలాంగూడలో ఘనంగా కుమ్రం సూరు వర్ధంతి వేడుకలు..

పోరాటయోధుడు సూరు అని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. మండలంలోని కొలాంగూడలో కుమ్రం సూరు వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నిర్వహణ కమిటీ సభ్యులు నిర్వహించిన వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ముందుగా కుమ్రం సూరు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం కుమ్రం భీంతో పోరాడిన యోధుడు కుమ్రం సూరు అన్నారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలన్నారు.

# బుల్డోజర్ వచ్చింది

■ అసైన్డ్ భూముల్లో ఆక్రమణల తొలగింపు

■ ఆక్రమణలపై మున్సిపల్, రెవెన్యూ అధికారుల కొరడా

■ రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం..

■ స్వాధీనం చేసుకున్న భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు..

■ హైడ్రా తరహాలో జిల్లాలోనూ ఉక్కుపాదం మోపాలి

■ గత ప్రభుత్వ పాలనలో చెరువులు, భూముల కబ్జా

■ చెరువులు, భూముల కబ్జాలో నిర్మల్ జిల్లా టాప్

■ అక్రమార్కులకు అండగా రంగంలోకి రాజకీయ నేతలు..

-వివరాలు 11లో



# విజన్ 2030తో గిరిజనుల సంక్షేమం

■ ఆదివాసీ విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో అర్థమయ్యే విధంగా విద్యా బోధన...

■ ఉపాధి పొందేందుక అవసరమైన శిక్షణ తరగతులు

■ గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'కర్మయోగి అభియాన్ జాతీయ సదస్సులో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే..


13

విజన్-2030తో జిల్లాలోని గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. న్యూఢిల్లీలో శుక్రవారం గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'కర్మ యోగి అభియాన్' జాతీయ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వాంకిడి మండలం లింబుగూడ ప్రాంతంలోని బహుళార్థక ప్రయోజన కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ప్రధాన మంత్రి జన్మన్ పథకం ద్వారా పీవీటీ జీలకు వైద్యం, విద్య, పౌష్టికాహారం అందిన్నట్లు తెలిపారు. గిరిజన యువత ఉపాధి పొందేందుకు అవసరమైన శిక్షణ అందించి ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.

భార్యపై కోపంతో అత్తింటికి నిప్పు 4

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగవంతం చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి, షెట్ పల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఏ. ఈ. కాంసాని లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్ మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని వేలాల గ్రామంలో గల ఇసుక రీచ్ ప్రాంతాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఇసుకను తీయాలని, ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణాలకు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ముందుగా ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**చెన్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
వాహనదారులు సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పట్టణ సీఐ దేవేందర్ రావు హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో ప్రధాన కూడలిల వద్ద పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని ఒకవేళ మైనర్లు వాహనాలు నడిపే సమయంలో పోలీస్ సిబ్బందికి చిక్కితే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ తప్పదని ఆయన సూచించారు. పట్టణంలో ఇష్టానుసారంగా రోడ్లపై పార్కింగ్ చేయడం లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం తమ దృష్టికి వచ్చిందని ఇకనుండి రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. త్రిబుల్ సవారితో పాటు మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ అధిక స్పీడ్ తో కొంతమంది యువకులు ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారని వారికి కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ముఖ్యంగా పాత బస్టాండ్ నుండి స్టేట్ బ్యాంక్ వరకు ఇష్టమైన రీతిలో ఆటోలు మరియు ద్విచక్ర వాహనాలు రోడ్లపై నిలుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఇకపై అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిస్తామని వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు చూపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.






# పాతాళగంగ.. పైపైకి..!

**ఆసిఫాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. దీంతో సిర్పూర్ టి మండలం ఇటుకల పహాడ్ గ్రామం శివారులో ఓ బోరు బావి నుంచి కరెంటు లేకున్నా, స్టార్టర్ బటన్ నొక్కకున్నా నీరు ఉబికి వస్తోంది. ఉప్పొంగుతున్న జలాలు చూసి స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కొండచిలువ కలకలం

**కాజగ్‌నగర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలం కొత్త సార్సాల సమీపంలో గురువారం రాత్రి రోడ్డుపై భారీ కొండచిలువ కలకలం సృష్టించింది. పనులు పూర్తిచేసుకుని ఇళ్లకు వెళ్తున్న ప్రజలకు రోడ్డు దాటుతూ కొండచిలువ కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఒకవైపు పెద్ద పులి భయభ్రాంతులకు గురి చేస్తుండగా కొండ చిలువ కనిపించడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.



# అదరగొట్టిన అతిథి గుసాడీలు

**తలమడుగు, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే పండగలలో అతి ముఖ్యమైన పండగ గుసాడి దండారి. ఈ దండారి 10 రోజుల పాటు ఆదివాసీలు ఎక్కడుంటే అక్కడ డోలు చప్పులతో గుసాడీల నృత్యాలతో గ్రామమంతా ఒక పండగ వాతావరణం నెలకొల్పుతారు. మండలంలోని ఝరి పున్నగూడ గ్రామానికి బోథ్ మండలానికి చెందిన పాట్నాపూర్ గుసాడీ దండారీలు అతిథులుగా విచ్చేశారు. వారికి స్థానికంగా ఉన్న గుసాడీలు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. దాదాపుగా వంద మందికి పైగా ఒకే చోట గుసాడీలు నృత్యం ఆడుతుంటే ఆటను చూడడానికి ఇతర గ్రామాల నుంచి వందలాది సంఖ్యలో జనాలు తరలివచ్చారు. వాళ్ళు చేస్తున్న గుసాడి నృత్యాలు కనువిందుపరిచాయి. అతిథులుగా వచ్చిన గుసాడీలను స్థానికులు ఘనంగా సత్కరించారు. అన్ని మర్యాదలలో ఆదివాసీ మర్యాద అదో ప్రత్యేకం వారికి కావలసిన ఏర్పాట్లను దగ్గరుండి చూసుకొని అతిథులుగా వచ్చిన గుసాడీలను ఆట పాటలతో సాంస్కృతిక ఆదివాసీ నృత్యాలతో ఆనందంగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో పటెల్ కుమ్ర గంగాధర్, కుమ్ర జ్ఞానేశ్వర్, మహాజన్ సీడం లక్ష్మణ్, కోవా భీంరావ్, మాధవ్, చత్రపతి గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



# 108 వాహనంలో మహిళ ప్రసవం

**వాంకిడి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఘాట్ జనగాం గ్రామానికి చెందిన రేణుక అనే గర్భిణి 108లో ప్రసవించింది. శుక్రవారం ఉదయం రేణుక పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. ఈ తరుణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో స్థానిక అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఈ విషయాన్ని వైద్య అధికారులకు సమాచారం అందించారు. వారి సూచనల మేరకు ప్రసవం జరిపించగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్య సేవల కోసం వాంకిడి ఆసుపత్రికి తరలించారు.



# ఈ వైన్స్‌లను తరలించండి.. వినతిపత్రం అందజేత

**బోథ్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రంలోని నాలుగో వార్డులో నివాసాల మధ్య ఉన్న వైన్స్ లను తరలించాలని శుక్రవారం ఎక్సైజ్ సిబ్బందికి కాలనీవాసులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. వైన్స్ పరిసర ప్రాంతాల్లో బాలికల వసతి గృహము, స్కూల్, హాస్పిటల్‌లు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న వైన్స్ ల వలన మా కాలనీ ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది. నివాసాల మధ్య ఉన్న వైన్స్ లను కొత్త పాలసీలో వేరొక చోటికి తరలించాలని కాలనీ వాసులు ఎక్సైజ్ సిబ్బందిని కోరారు.





## జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ

# సమర్థవంతంగా నిర్వహించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు, డి. సి. ఎం. ఎస్. -ఆదిలాబాద్ మేనేజర్ ప్రమోద్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి డివిజనల్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులతో వరి ధాన్యం కొనుగోలు పై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025 -26 సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, 3 లక్షల 58 వేల 970 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయకూడదని, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, తేమ శాతం యంత్రాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిల్వ చేయాలని, కొనుగోలు సమయంలో ఎప్పటికప్పుడు ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తూ రైతుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, మౌలిక వసతులు కల్పించాలని, తాత్కాలిక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తమ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి కొనుగోలుకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే గన్ని సంచులు రైతులకు అందించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. సరిహద్దుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని, నకిలీ ట్రక్ షీట్లు జారీ చేసే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం ధాన్యం నిల్వ చేసే గన్ని సంచులను ఎర్ర దారంతో కుట్టి "%వా%" అక్షరాన్ని సంచిపై రాయాలని, దొడ్డు రకం దాన్యం సంచులను ఆకుపచ్చదారం తో కుట్టాలని తెలిపారు. జిల్లాలో 301 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో భాగంగా తేమశాతం యంత్రాలు, టార్పాలిన్లు, త్రాగునీరు, నీడ తదితర విషయాలకు సంబంధించి పి.సి.ఎస్.ఎ.పి. యాప్, గన్ని సంచుల నిర్వహణ కోసం మేనేజ్మెంట్ యాప్, పట్టాదారు, బ్యాంకు పాస్ పుస్తకాలు, ఆధార్, మొబైల్ నెంబర్ నిర్వహణపై ఓ.పి.ఎం.ఎస్. యాప్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం వరి ధాన్యం కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, డి సి ఎం ఎస్, ఐ కె పి ల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులతో హార్వెస్టర్ వాహనాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేయబడిన రైతుల పంట సాగు డాటా ప్రకారం మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, హార్వెస్టర్ వినియోగం సమయంలో ఆర్ పి ఎం 18-20 ఉండేలా పర్యవేక్షించాలని, ఇలా నిర్దేశిత వేగంతో వినియోగించినట్లయితే తాలు పోయి నాణ్యమైన ధాన్యం వస్తుందని తెలిపారు. హార్వెస్టర్ వాహన వినియోగ సమయంలో నిబంధనలను పాటించాలని, కోతకు వచ్చిన తర్వాత మాత్రమే పంట కోయాలని, బ్లోయర్ యాక్టివ్ మోడ్ లో ఉండాలని తెలిపారు. అనంతరం వానాకాలం కొనుగోలుపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, డి.పి.ఎం.లు సారయ్య, స్వర్ణలత, ఎ.పి.డి. అంజయ్య, జిల్లా సమాఖ్య ప్రతినిధులతో కలిసి ఎ. పి. ఎం.లు, సి. సి.లు, వి. ఓ.లు, వి. ఓ. ఎ. లతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యాన్ని సేకరించాలని, మద్దతు ధరతో సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో 147 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్లను ఉపయోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## అక్రమ కేసులు ఎత్తివేయాలని

# జర్నలిస్టుల రాస్తారోకో

**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఏపీలో 'సాక్షి' పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జన్నారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరు నర్సయ్య మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం కు మధ్య వారదిగా ఎంతో క్రియ శీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్ట్ ల కక్ష పూరితంగా వ్యవరించడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ పై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గాజుల లింగన్న గౌడ్, స్థానిక జర్నలిస్టులు గౌనె సత్యం, కందుల రమేష్, అమరగొండ సతీష్, కాంతయ్య, కొత్త వేణు గోపాల్ గుప్తా, మేడ మురళి,ముస్తఫా, శివరామకృష్ణ, జీవీపీ రాజు, నిమిషా కవి రాజు, అజ్మత్, ఐలవేణి నర్సయ్య, మల్లేష్, కస్తూరి సతీష్, కాంగ్రెస్ నాయకులు గంగన్న యాదవ్, మహేంద్ర సంఘం నాయకులు కోడి జుట్టు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాణి పీహెచ్‌సీని 30 పడకల

# ఆసుపత్రిగా కొనసాగించాలి

**తిర్యాణి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
తిర్యాణి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి గానే కొనసాగించాలని మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ ఎదుట నాయకులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు రమేష్ గౌడ్ మాటాడుతూ 30 పడకలుగా ఉన్న పీహెచ్‌సీని 15 పడకల ఆస్పత్రిగా కుదించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తిర్యాణి మండలంలో 90 శాతం మంది గిరిజనులే జీవనం కొనసాగిస్తారని అన్నారు. పీహెచ్‌సీని 15 పడకల ఆసుపత్రిగా మారిస్తే గిరిజనులకు అన్యాయం చేసినట్లే అని విమర్శించారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజనులు ఇప్పుడిప్పుడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు.



అత్యంత వెనుకబడిన గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం మరిన్ని వైద్య పరికరాలు ఏర్పాటు, వైద్యులు, సిబ్బందిని నియమించకుండా పీహెచ్‌సీని కుదించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పీహెచ్‌సీ15 పడకల ఆసుపత్రిగా కుదించడాని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలోబీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు.

# పొట్టకూటి కోసం వెళ్లి.. అనంతలోకాలకు..!

**ఖానాపూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
కుటుంబాన్ని పోషించటం కోసం గ్రామాన్ని విడిచి కూలీ కోసం వెళ్లిన వెంకటేష్ అనంత లోకానికి వెళ్లిన ఘటన నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. దస్తురాబాద్ మండల కేంద్రంలోని దావనపల్లి వెంకటేష్ (55), అతని కుటుంబాన్ని పోషించడం కోసం బీవండి పట్టణంలో వర్క్ షాప్‌లో కూలి పని చేయడానికి వెళ్లిన అతనికి గురువారం విద్యుత్ షాక్ తగిలి అక్కడికి అక్కడే మృతి చెందాడు. కుటుంబాన్ని పోషించడానికి వెళ్లిన వెంకటేష్ అనంత లోకానికి వెళ్లాడని, కుటుం బీకుల రోదన చూచి కాలనీవాసులు దుఃఖ సముద్రంలో మునిగిపోయారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు.





## బోధకాలు వ్యాధి

# నివారణే లక్ష్యం

**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మురిమడుగు గ్రామంలో శుక్రవారం ఫైలేరియా (బోధకాలు) డాక్టర్ ఉమాశ్రీ జన్నారం వైద్యాధికారి ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ ఉమా శ్రీ మాట్లాడుతూ.. ప్రజలు బోదకాల వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్ల చుట్టూ మురుగునీరు చేరకుండా చూసు కోవాలన్నారు. మురుగునీరు చేరడం వల్ల ఈగలు దోమలు వాలి మలేరియా డెంగ్యూ లాంటి ప్రాణాంతకరమైన వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పోచయ్య, రాంబాబు, లక్ష్మి సూపర్వైజర్, డాక్టర్ గంగాదేవి, విశ్వాస్, సులోచన, కమలాకర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన దండారి సంబరాలు





**దండేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఆదివాసుల ఆరాధ్య దైవం అమ్మలకు అమ్మగా కొలువైన దండేపల్లి మండలంలోని గుడిరేవు గ్రామంలో పద్మల్ పూరి కాకోబాయి ఆలయంలో గత వారం రోజుల నుండి దండారి సంబరాలు మొదలైనాయి అందులో భాగంగా శుక్రవారం ఆదివాసులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని చిన్నారులు యువకులు వృద్ధులు సైతం కాకొబాయి అమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు ఆదివాసులు నెమలి ఫించములు ధరించి చూడముచ్చటగా అలంకరణలతో పాటలు పాడుతూ ఆటలు ఆడినారు గోండు భాషా సాహిత్యం ప్రదర్శనలు నిర్వహించారు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల్లోనుండి సైతం భక్తులు వచ్చి దర్శించుకున్నారు తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మెన్ కొట్నాక తిరుపతిముఖ్య అతిధిగా హాజరైనారు ఆలయకమిటి నిర్వాహకులు వసతులు కల్పించారు.



## భీమన్న గుట్ట భూములు కాపాడాలి

**నిర్మల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
భీమన్న గుట్ట ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ముదిరాజ్లకు కేటాయించిన స్థలాన్ని వారికే అప్పగించి న్యాయం చేయాలని కోరుతూ ముదిరాజ్ కులస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా పండ్ల చెట్ల పెంపకం ద్వారా ముదిరాజ్ కులస్తులకు జీవనోపాధి కల్పిస్తున్న భీమన్న గుట్ట ప్రాంతం నేడు ఆక్రమణలకు గురవుతుందని ముదిరాజ్ కుల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ముదిరాజ్ కులస్తులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సాక్షి దినపత్రికపై దాడులు సరికాదు



**దండేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఏపీలో సాక్షి దినపత్రికపై అక్కడి ప్రభుత్వం దాడులు చేయడం సరికాదని దండేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బండి రవిగౌడ్,ఎడ్ల రాజన్న అన్నారు. ఈ మేరకు దండేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ రోహిత్ దేశ్ పాండే కు వినతి పత్రం అందించారు. సాక్షిపై ఏపీ ప్రభుత్వం దాడులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు గోపతి శ్రీనివాస్ సభ్యులు గాలిపెల్లి వెంకటపతి, అల్లంల కుమారస్వామి, వెంకటేష్, బచ్చుల సుబాష్, చందు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్



**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రేషన్ దుకాణాలను శుక్రవారం తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని జీసీసి గోదాంలో ఉన్న రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి, లబ్ధిదారులకు బియ్యం పంపిణీ, స్టాక్ రికార్డులను పరిశీలించారు. ప్రతి లబ్ధిదారునికి బియ్యాన్ని అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిసి చౌదరి, కస్తూరి ప్రభాకర్, గోదాం సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

**దండేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని శుక్రవారం దండేపెల్లి మండలం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దాడి యత్నాన్ని నిరసిస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు అనంతరం ఎమ్మార్వో దేశపాండేరే వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాపన్న, సతీష్, వినయ్, నిశాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన



**కుభీర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
పత్తి రైతులు తమ పంటను కనీస మద్దతు ధరకు నేరుగా, మధ్యవర్తులు లేకుండా విక్రయించుకునేందుకు "కపాస్ కిసాన్ యాప్" ఎంతో ఉపయోగకరమని సోనారి క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎం. నారాయణ తెలిపారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని సోనారి క్లస్టర్‌లోని హెూపోలి, గోడాపూర్ గ్రామాల రైతులకు ఆయన యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్ మరియు భూమి రికార్డుల ఆధారంగా నమోదు చేసుకోవచ్చు. మార్కెట్‌లో రద్దీని తగ్గించేందుకు స్లాట్ బుకింగ్ సదుపాయం ఉండగా, లావాదేవీల్లో పారదర్శకత కోసం పేమెంట్ ట్రాకింగ్ ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ప్లేస్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, ఆధార్, పట్టాదారు పాస్‌బుక్, పంట రకం, విస్తీర్ణం వంటి వివరాలు నమోదు చేయాలని, తరువాత కావలసిన మార్కెట్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పత్తి రైతులు పాల్గొన్నారు.

## భార్యపై కోపంతో అత్తింటికి నిప్పు



**సిర్పూర్ (యు), అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
లింగాపూర్ మండలంలోని ఎల్ల పటార్ గ్రామంలో గురువారం ఓ అలుడు భార్యపై ఉన్న కోపంతో అత్తారింటికి నిప్పంటించాడు. ఈ ఘటనలో ఇంటి పైకప్పుతో పాటు ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఎల్లపటార్కు చెందిన అబ్జల్బీ భర్త కొంతకాలం క్రితం మృతి చెందారు. ఆమె తన కూతురిని జైనూర్ మండలానికి చెందిన ముజాయిజ్ బేగ్ అనే యువకునికి తొమ్మిది నెలల క్రితం పెళ్లి చేశారు. ముజాయిజ్ మద్యానికి బానిసై తరచూ భార్యను వేధించేవాడిగా తెలిసింది. ఈ పరిస్థితుల్లో అతని భార్య 15 రోజుల క్రితం తన పుట్టింటికి వచ్చేసింది. గురువారం మధ్యాహ్నం మద్యం సేవించి వచ్చిన ముజాయిజ్, ఎల్లపటార్లోని అత్తారింటికి చేరి కత్తితో తల్లి-కూతుళ్లపై దాడికి యత్నించాడు. వారు భయంతో ఇంటి నుండి బయటకు పరుగెత్తారు. అనంతరం ఇంట్లోకి ప్రవేశించిన ముజాయిజ్, గ్యాస్ సిలిండర్ లీక్ చేసి నిప్పు పెట్టాడు. మంటలు తీవ్రమై ఇంటి పైకప్పుతో పాటు అందులోని సామానంతా కాలిపోయాయి. ఈ ఘటనలో బాధిత కుటుంబా నికి సుమారు రూ.2 లక్షల మేర ఆర్థిక నష్టం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## కరాటేలో కుభీర్ విద్యార్థుల ప్రతిభ

**కుభీర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ నిర్మల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల కరాటే ట్రైనింగ్ అండ్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో కుభీర్ మండలంలోని చాణక్య సంస్కృతి పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. వివిధ జిల్లాల నుంచి 800 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో, కుభీర్ విద్యార్థులు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. జపాన్ కరాటే శోటోకన్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను అసోసియేషన్ ఇండియా చీఫ్ పరీక్షకులు సెన్సాయి రాపోలు సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా పరీక్షకులు సెన్సాయి తేజసింగ్ భాటియా పర్యవేక్షించారు. ఈ పరీక్షల్లో చాణక్య సంస్కృతి పాఠశాల విద్యార్థులైన పి.ఆధ్య (1వ త.), టి.శ్రీనిధి (4వ), డి.రాణవిత (4వ), జె.ఆరుష్ (4వ), టి.మధుప్రియ (5వ), పి.ఆకర్ష్ (5వ), టి.హరీష్ సింగ్ (6వ), యస్.సవిధన్ (6వ), పి.మనిదిప్ (7వ), జి.నీక్షిత్ (7వ), పి.సహస్ర (యూకెజి) వంటి 11 మంది విద్యార్థులు జూనియర్ రెడ్ ఎల్లో బెల్ట్‌లు సాధించారు. పిల్లల విజయంతో పాఠశాల డైరెక్టర్ పి.సతీష్, జె.శ్రావణ్, ప్రిన్సిపల్ పి.నరేష్, కరాటే కోచ్ ప్రతీక్ష విద్యార్థులను అభినందించారు.

## బీసీ బంద్‌కు సీపీఐ(ఎం) మద్దతు

**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
బీసీ రిజర్వేషన్ లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ కు సీపీఐ(ఎం) మద్దతు ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి.పోశెట్టి ఒక్క ప్రకటనలో శుక్రవారం తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా, మండలాలు, పట్టణాల్లో, ధర్నాలు, ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసనలు చేపడతామని పేర్కొంన్నారు. ఈ ఉద్యమాల్లో బీసీ సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్రవాదులు చురుకుగా పాల్గొని బీసీల హక్కుల కోసం ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, దిగంబర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులలో ఇంగ్లీష్‌పై భయాన్ని తొలగించాలి

**నార్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నార్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రోగ్రామ్‌పై ప్రధానోపాధ్యాయు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులలో ఇంగ్లీష్ బేసిక్ లెర్నింగ్ సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల ఉచ్చారణ, రీడింగ్, రైటింగ్ స్కిల్స్‌ను మెరుగుపరచడంలో కొత్త బోధనా పద్ధతులను అనుసరించాల న్నారు. విద్యార్థులలో ఇంగ్లీష్‌పై భయాన్ని తొలగించి, సులభమైన బోధన విధానాలతో వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## దండారీ ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్పీ, ఏఎస్పీ



**ఇంద్రవెల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని గౌరాపూర్ గ్రామంలో దండారీ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో పాటు ఏఎస్పీ కాజల్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుస్సాడీలు, మహిళలతో కలసి సంప్రదాయ నృత్యాలు చేశారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. యువతి, యువకులు చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



## లేగదూడకు అంత్యక్రియలు

**కుభీర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

కుభీర్ గ్రామంలోని శివాజీ కాలనీలో ఓ లేగదూడ మృతి చెందింది. మృతి చెందిన దూడ ఎవరికి చెందినదో తెలుసుకోవడానికి పలు వాట్సాప్ గ్రూప్ లలో పంపినప్పటికీ ఎవరూ స్పందించకపోవడంతో గ్రామ పంచాయతీ సెక్రటరీకి తెలియజేయగా ఆయన సానుకూలంగా స్పందించి జెసిబి ద్వారా అంత్యక్రియలకు సహకరించారు. దీంతో హిందూ సాంప్రదాయాల ప్రకారం లేగదూడకు అంత్యక్రియలు నిర్వహించారు.



# ట్రైబల్ మ్యూజియం, లైబ్రరీ పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నార్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ ఎంపీడీవో కార్యాలయ సమీపంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం, లైబ్రరీ పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. మ్యూజియం భవనం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి బింబించేలా ఉండే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భవన నిర్మాణంలో స్థానిక శిల్ప కళా వైభవాన్ని ప్రతిఫలించేలా డిజైన్ చేయాలని, పర్యాటకులను ఆకర్షించేలా మ్యూజియం నిర్మాణం ఉండాలని తెలిపారు. లైబ్రరీలో గిరిజన చరిత్ర, సాహిత్యం, భాషలపై ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. లైబ్రరీ ద్వారా విద్యార్థులు, పరిశోధకులకు ఉపయోగపడే వనరులను సమకూర్చే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రతిరోజు పనుల ప్రగతిని పర్యవేక్షించాలని, పనుల నాణ్యత పై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ రవీందర్, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



## బీసీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షునిగా చేరాల వంశీ

**మంచిర్యాల, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బీసీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షునిగా మంచిర్యాల జిల్లాకు చెందిన చేరాల వంశీ ఎన్నికయ్యాడు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి సంఘాల సమావేశంలో వంశీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తానని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు ఉద్యమిస్తానని, బడుగు బలహీన విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడతానని అన్నారు.



## భవిత కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నార్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, శిక్షణా కార్యక్రమాల అమలు విధానం, హాజరు స్థితి తదితర అంశాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రం ద్వారా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యా సౌకర్యాలు, డిజిటల్ లెర్నింగ్ వనరులు, స్పెషల్ కోచింగ్ అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతిని క్రమం తప్పకుండా పరిశీలించి, బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు బోధన అందించడంతోపాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, సామాజిక అవగాహన అంశాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. భవిత కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మెరుగైన భవిష్యత్తు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

## దండారి ఉత్సవాల్లో సందడి చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్



**గుడిహత్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

గుడిహత్నూర్ మండలంలోని మాన్కాపూర్ గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఏఎస్పీ కాజల్ సింగ్ పాల్గొని గిరిజన సంప్రదాయ గుస్సాడి నృత్యం చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మ టహాజన్ మాట్లాడుతూ గిరిజనుల సాంప్రదాయాలు మన సమాజానికి అద్దం పట్టేవి, ఇలాంటి దండారి గుస్సాడి ఉత్సవాలు ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో కీలకం అని అన్నారు, ఈసందర్భంగా ఏఎస్పీ కాజల్ సింగ్ గిరిజన మహిళలతో కలసి ఎంతో ఉత్సాహంతో నృత్యం చేయడంపై గిరిజన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ సర్మేడీలు కలిసి ఎస్పీ, ఏఎస్పీ కాజల్ సింగ్‌ని శాలువాతో సన్మానించారు. ఇచ్చోడ సీఐ రాజు, గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్, గ్రామ పటేల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## టెలిమెడిసిన్ పనితీరును పరిశీలించిన కలెక్టర్

**నార్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్వశోధన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమలులో ఉన్న టెలిమెడిసిన్ కార్యక్రమం పనితీరును జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో టెలిమెడిసిన్ సదుపాయం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్ద నగరాలకు వెళ్లకుండానే రోగులు స్థానిక ఆరోగ్య కేంద్రాల ద్వారానే నిపుణుల వైద్య సలహా, చికిత్స పొందే అవకాశం కలుగుతోందని తెలిపారు. అనంతరం నార్నూర్ మండల పరిధిలోని 25 మంది టిబి రోగులకు వచ్చే ఆరు నెలలపాటు ఆహార బాస్కెట్లు అందజేయడానికి శ్వశోధన్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు కలెక్టర్ రాజర్షి షా ట్రస్ట్ ప్రతినిధులను అభినందించి నిక్షయ మిత్ర సర్టిఫికేట్లు అందజేశారు. అదేవిధంగా, టిబి రోగులకు ఆహార బాస్కెట్లు అందజేసిన జాధవ్ సుదర్శన్ కు కలెక్టర్ నిక్షయ మిత్ర సర్టిఫికేట్ అందజేశారు. టిబి నిర్మూలనలో సామాజిక సంస్థలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ బంద్‌కు అన్ని వర్గాల మద్దతు

**బోథ్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

రాజకీయాల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన తెలంగాణ బంధు కు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్, బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సి పీ ఐ, సి పీ ఎం నాయకులు, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్‌లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బందు కు పూర్తి స్థాయిలో మద్దతు ఇవ్వనున్నారు వారిలో బోథ్, పొచ్చెర అంబేద్కర్ సంఘం సభ్యులు, బోథ్ మున్నూరు కాపు సంఘం నేతలు, పద్మశాలి సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, మైనారిటీ సభ్యులు ఉన్నారు.

# అస్పిరేషనల్ బ్లాకులో భాగంగా ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ కార్యక్రమం పర్యవేక్షణ

### ఆదివాసి సంప్రదాయాలు గొప్పవి - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**నార్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అస్పిరేషనల్ బ్లాక్ పరిధిలో అమలవుతున్న ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రోగ్రామ్ అమలు తీరును జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భం గా కలెక్టర్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, వారు నేర్చుకుంటున్న ఇంగ్లీష్ పాఠాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్టోరీస్, పోయెమ్స్, టూ లెటర్ వర్డ్స్, త్రీ లెటర్ వర్డ్స్, ఫోర్ లెటర్ వర్డ్స్ వంటి పదాలు చదవడం, రాయడం ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వలన తాము ఇంగ్లీష్ నేర్చుకోవడంలో మంచి అభివృద్ధి సాధిస్తున్నామని విద్యార్థులు తెలిపారు. ఇంగ్లీష్ భాష ఇప్పుడు ప్రతి విద్యార్థికి అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమశిక్షణతో చదవడం, రాయడం అలవాటు చేసుకోవాలి. ఇంగ్లీష్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక అవకాశాలు లభిస్తాయి అని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని పెంచేందుకు రూపొందించిన ప్రత్యేక పుస్తకంలోని వర్క్ షీట్స్‌ను ప్రతిరోజు పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా గుణాత్మక విద్య కోఆర్డినేటర్ అజయ్ ఈ కార్యక్రమం అమలు విధానాన్ని, ఇప్పటి వరకు సాధించిన ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ అనిత, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ తిరుపతి పాల్గొన్నారు.

## ఆదివాసి సంప్రదాయాలు గొప్పవి...

జిల్లా కలెక్టర్ రాజర్షి షా నార్నూర్ మండలంలోని గుండాల గ్రామంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మన ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు మన గర్వకారణాలని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పిల్లల విద్యపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచిస్తూ, పిల్లలు చదువుతో పాటు మన భాషను కూడా నేర్చుకోవాలన్నారు. ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, అనారోగ్య సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని, ఉచితంగా మంచి వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామస్తులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి



**నార్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నార్నూర్ మండలం గుండాల గ్రామాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నిర్మాణ దశను ప్రత్యక్షంగా పరిశీలించి, కూలీలు, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం కల్పిస్తున్న గృహాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి లబ్ధిదారుడు స్వంత గృహం కలగటం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. ఎక్కడైనా సాంకేతిక లేదా పరిపాలనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి, బేస్‌మెంట్ నిర్మాణం, పైకప్పు పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. పూర్తికాని ఇళ్లు తక్షణమే పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భనలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీ వీసీకి సన్మానం

**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బాసర ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్‌గా నియామకమై సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం వీసీ చాంబర్‌లో వైస్ ఛాన్సలర్ గోవర్ధన్‌ను గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ తరపున శాలువాతో సన్మానించి చిత్రపటాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా వీసీ గోవర్ధన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సహకారంతో యూనివర్సిటీని ముందుకు నడిపిస్తున్నానని అన్నారు. ప్రతి ఉద్యోగి తనకు కేటాయించిన విధులను నిబద్ధతో పని చేస్తూ యూనివర్సిటీ అభివృద్ధి విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గెస్ట్ ఫ్యాకల్టీ యూనియన్ అధ్యక్షుడు ముత్యం, కృష్ణ, శ్రీధర్,వీణా, హారిక,సోనియా తదితరులు పాల్గొన్నారు.



# బాంబు క్రాఫ్ట్ యూనిట్‌లో మహిళలకు కలెక్టర్ ప్రోత్సాహం

**నార్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ రాజార్షి షా శుక్రవారం నార్నూరు మండలంలోని బాంబు క్రాఫ్ట్ యూనిట్‌ను సందర్శించారు. యూనిట్‌లో ఏర్పాటు చేసిన వివిధ మిషనరీల పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అక్కడ తయారవుతున్న బాంబు ఉత్పత్తుల నమూనాలను చూశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ యూనిట్‌లో 20 మంది మహిళలకు 10 రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. మరింత నాణ్యతతో ఉత్పత్తులు తయారు చేసి, అదిలాబాద్, హైదరాబాద్ ఇతర పట్టణాల్లో మార్కెట్‌ను విస్తరించాలని సూచించారు. స్వయం ఉపాధి సాధించి, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం మహిళా సభ్యులు కలసి జిల్లా కలెక్టర్ రాజార్షి షా,



రవీందర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీఓ గంగ్ సింగ్, పీఆర్ ఏఈ లింగన్న, ఏపీఎం రాజారం తో పాటు సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్యుల సలహా మేరకే మందులను వాడాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### మూఢనమ్మకాలు, నాటు వైద్యాన్ని నమ్మ వద్దు

### ఆదివాసీల కోసం మెగా మెడికల్ క్యాంపుల ఏర్పాటు

**ఇచ్చోడ, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

మారుమూల ఆదివాసి గ్రామాలలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలను అందించాలని సద్దుదేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున ఇచ్చోడ మండలం మారుమూల మేడిగూడ గ్రామం నందు ఆదిలాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రులు శ్రీకృష్ణ హాస్పిటల్, క్రోమ్ ఆస్పత్రి, హర్ష క్లినిక్, సాయిరాం ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రారంభించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాల నడుమ స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తో, వైద్య బృందం తో కలిసి రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరం నందు జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, గైనకాలజీ, డెర్మటాలజీ, డెంటల్, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే వైద్య చికిత్సలను అందజేయడం జరిగింది.ఈ వైద్య శిబిరం నందు ఇచ్చోడ మండలం మేడిగూడ గ్రామము మరియు పరిసర గ్రామాల నుండి దాదాపు 250 మంది ఆదివాసి ప్రజలు వైద్య శిబిరం నందు పాల్గొని వైద్య చికిత్సలను పొందడం జరిగింది. ముఖ్యంగా మేడిగూడ గ్రామం నందు బాలికల హాస్టల్ విద్యార్థులు కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించుకోవడం జరిగింది. ప్రజలకు నిర్వహించిన కంటి పరీక్షలలో దాదాపు 25 మందికి శస్త్ర చికిత్స అవసరం కాక వారికి ఉచితంగా స్థానిక హాస్పిటల్ నందు శస్త్రచికిత్సలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూచించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలందరూ వైద్య చికిత్సలను పొంది ఉచితంగా మందులను మాత్రమే వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. అదేవిధంగా ఆదివాసీలు గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయిని పండించడం వాడటం వ్యాపారం చేయడం వల్ల సమాజం నష్టపోతుందని అదేవిధంగా దానికి బానిస ఆయన కుటుంబాలు రోడ్డున పడతాయని తెలియజేశారు. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో రోడ్డు నియమాలను సక్రమంగా పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లైన్ నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ హండ్రెడ్ సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని సరైన వయస్సు వచ్చిన తర్వాత వారికి లైసెన్స్ మేళాను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అర్హత ఉన్న వారు ప్రభుత్వ విధివిధానాల ప్రకారం లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా, ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడా సీఐ బండారి రాజు, ఎస్ఐ వి పురుషోత్తం, డాక్టర్లు ఆదే క్రాంతి, రజిత క్రాంతి, సాయికిరణ్, రాహుల్ పుష్కర్, సాయిరాం, మహేష్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు వైద్య సలహాదారుడు శాంతరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాసర ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బాసర 2025 – 2026 ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం బాసర ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా సభ్యులు బాసర సీనియర్ పాత్రికేయుల సమక్షంలో సమావేశం శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొండూరి ప్రతాప్ రావు, దేవునే శంకర్ రావు, అధ్యక్షులుగా జాదవ్ దత్తు పటేల్, ఉపాధ్యక్షులుగా జాదవ్ గణేష్ పటేల్, పింపలే రామేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా రత్నెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శిగా గడ్డం రాజేందర్, గురప్ప శంకర్, కోశాధికారిగా మల్లెల మోజెష్, పీఆర్వోగా కారేగం సాయందర్, సలహాదారులుగా కోర్వ సదానంద్, మమ్మాయి మహేందర్, బిస్నె సంతోష్, పల్లె హరిదాస్, సుధాకర్, అనిల్, కమిటీ సభ్యులుగా బత్తిరి ప్రసాద్, దొడ్ల నగేష్, ఇందూర్ అనిల్, సోలంకే రవి పటేల్, జంగం మహేష్, వేంప ల్లి సంతోష్ గౌడ్, దావు రాజు, బచ్చువర్ రవి, విజయ్ఎమ్మెవార్, అవధూత్, విశాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సీజేఐపై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి



**కాసిపేట, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడికి యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గొడిశెల క్రాంతి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ సునీల్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గొడిసెల క్రాంతి మాట్లాడుతూ.. ప్రధాన న్యాయమూర్తిపై దాడికి యత్నించడం దారుణమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గొడిశెల క్రాంతి, గ్రామ అధ్యక్షులు గొడిసెల కుమార్, ఆరుణ్, సీనియన్ నాయకులు గొడిసెల బుగ్గ రాజు, లంక లక్ష్మణ్, ఉప్పులేటి తిరుపతి, చొప్పదండి ప్రణయ్, సురేందర్, ఆజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌తో ప్రాణాలను కాపాడుకోవచ్చు

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

గుండెపోటు వచ్చిన వ్యక్తికి సీపీఆర్ విధానం ద్వారా చికిత్స అందిస్తే మనిషి బ్రతికే అవకాశం ఉంటుందని డాక్టర్ భీంరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో 108సిబ్బందితో సీపీఆర్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సీపీఆర్ పై డెమో చూపించారు. మనిషీ అకస్మాత్తుగా ఉన్నట్టుండి ఛాతీలో నొప్పి వచ్చి స్పృహ కోల్పోయి పడిపోతే సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు సీపీఆర్ పై అవగాహన పెంచుకొని, అపదలో ఉన్న వ్యక్తిని కాపాడుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ రాంకిషన్, 108 ఈఏంటీ సతీశ్, ఉపాధ్యాయులు రమేశ్, భగత్, శ్రీనివాస్, పైలెట్ నవీన్ కుమార్, మహేశ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**గుండాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**

**ప్రధానోపాధ్యాయుడికి మెమో జారీ చేయాలని మండల విద్యాధికారి ఆదేశం**

**నార్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నార్నూర్ మండలంలోని గుండాల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల తరగతులను పరిశీలించిన కలెక్టర్, వారితో మాట్లాడి పాఠశాల బోధనా స్థాయి, అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో పాఠ్యపుస్తకాల వినియోగం, బోధన పద్ధతి, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం పాఠశాల స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్, మిడ్ డే మీల్ రికార్డులు, శానిటేషన్ స్థితిని పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో లోపాలు గుర్తించిన కలెక్టర్, సంబంధిత ప్రధానోపాధ్యాయుడికి మెమో ఇవ్వాలని మండల విద్యా అధికారిని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, శుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యతన్నారు. రికార్డులు ఖచ్చితంగా నిర్వహించాలని, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనాలు, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేం దుకు అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





# బీసీ సంఘాల ఐక్య వేదిక బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు

**మంచిర్యాల, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నేడు జరగబోయే రాష్ట్ర బంద్‌కు తమసంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాయలంలో విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముం దు కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీలో భాగంగా తప్పుల తడకగా సర్వే చేసి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. బీసీలకు నిజమైన రిజర్వేషన్ లు ఇచ్చి ఆదుకోవాలనే సోయి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి జాగృతికి చెందిన వ్యక్తి ప్రభుత్వం జీవో విడుదల చేసిన తర్వాత కోర్టుకు వెళ్లి ఎన్నికలను ఆపడం వెనక రేవంత్‌రెడ్డి కుట్ర ఉందన్నారు. బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, నాయకులు కృష్ణ మూర్తి, రమేష్, మల్లికార్జున్, ముకేష్‌గౌడ్, రాకేష్, వెంకన్న, రాజ్‌కుమార్, రమేష్, చక్రవర్తి, వెంకటేశ్వర్లు, చిరంజీవి, నరేదర్ పాల్గొన్నారు. శనివారం రాష్ట్ర బంద్‌లో భాగంగా ఆర్టీసీ బందుకు సహకరించాలని కోరుతూ శుక్రవారం ఆర్టీసీ ఉద్యోగులు మంచిర్యాల ఆర్టీసీ డిప్యూటి మేనే జర్‌కు రిప్రజెంటేషన్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.





## డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ

**లక్షెట్టిపేట, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కోర్స్ డైరెక్టర్ వామనుమూర్తి ఆధ్వర్యంలో లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల ఇంగ్లీష్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు ఒక రోజు డిజిటల్ లెర్నింగ్ అంశంపై శుక్రవారం శిక్షణ ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ నుండి కోఆర్డినేటర్లు భగత్ కుమార్, సత్యనారాయణ మూర్తి, విజయలక్ష్మి, మండల విద్యాధికారి శైలజ, డిజిటల్ లెర్నింగ్ సైబర్ సెక్యూరిటీ తదితర అంశాల గురించి ఉపాధ్యాయులు నేర్చుకోవడంతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరికి జీవితంలో డిజిటల్ లెర్నింగ్, సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధికి ఉపయోగపడాలని సూచించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ వ్యవహరించిన షారిక్, రాజన్న, ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ అంశాల గురించి క్షుణ్ణంగా శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు పుస్తక బోధనతో పాటు డిజిటల్ లెర్నింగ్ నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ భరత్ కుమార్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు బీజేపీనే అడ్డంకి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దినకర్**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీజేపీనే ప్రధాన అడ్డంకిగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపినప్పటికీ, బీజేపీ ప్రభుత్వం దానిని ఆమోదించకుండా ఆపేసిందని విమర్శించారు. బీసీ సంఘాల నాయకులు బీజేపీ తీరును ఖండించాలని, తమ అసలైన రంగును ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్‌లో బిల్లును ఎందుకు ఆమోదించలేదో, 9వ షెడ్యూల్‌లో ఎందుకు చేర్చలేదో బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. అక్టోబర్ 18న సిపిఎం పార్టీ స్వతంత్రంగా నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని చాటాలని పిలుపునిచ్చారు.






## కావేరి ఆసుపత్రిలో నవజాత శిశువులకు అరుదైన వైద్యం

**నిర్మల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని కావేరి చిల్డ్రన్ హాస్పిటల్ లో ఐదు గురు నవజాత శిష్యులకు అరుదైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడినట్టు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చక్రధరి శ్రీకాంత్ లు తెలిపారు. రెండు నెలల క్రితం తమ హాస్పిటల్‌కు సోనాలకు చెందిన రచన మస్కాపూర్‌కు చెందిన లలిత వడ్డీలకు చెందిన సీతం నవజాత శిశువులను తీసుకురావడం జరిగింది అన్నారు. ముగ్గురు శిశువులు తక్కువ బరువుతో ఉండి వివిధ ఆరోగ్య సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉండగా వారికి అరుగుదైన వైద్యం అందించడం ద్వారా ప్రాణాలు కాపాడాలని వారి కుటుంబ సభ్యులు ప్రాధేయపడినట్లు తెలిపారు. దీంతో నిర్మల్, స్థానిక కావేరి పిల్లల హాస్పిటల్‌లోని అత్యాధునిక, హెపాఫిల్టర్స్ ఉన్న మాడ్యులర్ ఐసీయూలో చేర్చడం జరిగిందన్నారు. వీరు సీనియర్ పిల్లల వైద్య నిపుణులు డా.అప్పాల చక్రధారి, పిల్లల వైద్య నిపుణులు డా. కావేటి శ్రీకాంత్ పిల్లల వైద్య నిపుణురాలు డా.కావేటి నాగరంజని, ఇద్దరు అనుభవజ్ఞులైన నర్సింగ్ స్టాఫ్ పర్యవేక్షణలో అన్నిజాగ్రత్తలతో చికిత్స అందించడం జరిగిందన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ అంబటి లక్ష్మణ్ జిల్లా నాయకులు బుచ్చయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని, పొనకల్, బుడగ జంగాల కాలనీలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2025 అక్టోబర్ 26, 27 తేదీలలో ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లాలో బహిరంగ సభ, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టే నిర్వాహకుల




సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, నెలలు గడిచిన పెండింగ్ బిల్లులు జీతాలు ఇవ్వటం లేదని, అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం టిఫిన్లు పెట్టాలంటూ మండల విద్యాశాఖ అధికారులు, మిడ్ డే మీల్స్ కార్మికులపై ఒత్తిడి చేసి మరీ టిఫిన్లు పెట్టించారు. ఒక్కొక్క నిర్వాహకులు 50 వేల నుండి లక్ష రూపాయల వరకు అప్పుచేసి టిఫిన్లు పెట్టారు. అట్టి బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించలేదు. ఇలా అన్ని సమస్యలు చర్చించుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవటానికి కార్యక్రమం రూపొందించుకోవాలి. నిరంతరం మిడ్ డే మీల్స్ కార్మికుల సంక్షేమం కోసం పోరాడే సంఘం రాష్ట్ర మహాసభలకు కార్మికులందరూ వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు, లక్ష్మి సంఘ జిల్లాకమిటీ సభ్యులు, మంజుల, సువర్ణ, రాజేశ్వరి,మీరా,గౌరీ, వెంకటవ్వ,పోసవ్వ , దుబ్బావా తదితరులు పాల్గొన్నారు.ర



## వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి

**జైనూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువు వైద్య అధికారి మురళి కృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్ ఆర్ సికందర్ లు కోరారు. శుక్రవారం జైనూర్ మండలంలోని గుడామామడ గ్రామంలో ఉచిత పశువైద్యశివిరం నిర్వహించి, గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను అందించారు. గ్రామానికి చెందిన రైతుల సుమారు 455 పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మంగీలాల్, సూర్యకాంత్, ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

### డీసీసీ అధ్యక్ష పదవీ కోసం

## నాతరి స్వామి దరఖాస్తు



**బెల్లంపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఆర్పీ గార్డెన్ లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అధ్యక్షతన శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ పరిశీలకుడు నరేష్ కుమార్ హాజరయ్యారు. నూతనంగా డీసీసీ అధ్యక్ష ఎన్నిక నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. డీసీసీ అధ్యక్ష పదవికోసం దరఖాస్తు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జెయింట్ కన్వీనర్ నాతరీ స్వామి డిసిసి అధ్యక్ష పదవీ కోసం ఏఐసీసీ పరిశీలకుడికి దరఖాస్తును అందజేశారు. ఔత్సాహికులు మరి కొందరుడీసీసీ కోసం దరఖాస్తులు చేసుకొన్నారు.

## ఎడ్‌బిడ్ రోడ్డుకు మరమ్మత్తులు

**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తరోడ గ్రామం నుండి ఎడ్ బిడ్ వరకు ఉన్న రోడ్డు గుంతల మాయంగా మారింది. దీంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చొరవతో ఎట్టకేలకు రోడ్డు మరమ్మతులకు నోచుకుంది. అడుగడుగునా గుంతలు పడ్డ రోడ్డుపై ప్రయాణంకు, ఇబ్బందులు ఎదురవడంతో కొన్ని రోజులనుండి ఆర్టీసీ బస్సు కూడా ఆర్టీసీ వారు నడపడం లేదు. దీంతో చించాల,వెంకట పూర్,ఎడ్ బిడ్, ఎడ్ బిడ్ తండా,చింత కుంట తండా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా గ్రామ ప్రజల విన్నపం మేరకు ఎమ్మెల్యే గుంతలు పడ్డ రహదారి ని తాత్కాలికంగా మరమ్మత్తులకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే సూచన మేరకు శుక్రవారం ఎడ్ బిడ్ బీజేపీ నాయకులు నిమ్మపోతన్న, దత్తాత్రి, భూమన్న, రాంచందర్ రెడ్డిలు గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. మొరంను వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



# సివిల్ హాస్పిటల్ సిబ్బందికి కంటి పరీక్షలు

**బోథ్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని సివిల్ హాస్పిటల్ లో జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ సహకారంతో సివిల్ హాస్పిటల్ సిబ్బంది ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు 44 మందికి కంటి పరీక్షలు చేయగా 36 మందికి కంటి అద్దాలు అవసరం వున్న కారణంగా వారికి ఉచిత కళ్ళ అద్దాలు అందచేశారు ఇద్దరికి కంటి ఆపరేషన్ ఉన్నట్లు గుర్తించి వారిని రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే రవి, ఆప్తలమిక్ అధికారి ఆర్ భాస్కర్ రావు విషన్ టెక్నిషన్ డి.కృష్ణ పాల్గొన్నారు.



# ప్రారంభమైన దండారి సంబరాలు



**జైనూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

మారుమూల గ్రామాల్లో దండారి సంబరాలు జోరందుకున్నాయి. గిరిజన గ్రామాల్లో ఎక్కడ చూసిన ఆదివాసులు నూతన వస్త్రాలు ధరించి గుస్సాడీలతో కలసి చేస్తున్న నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఆదివాసులు సాంప్రదాయబద్ధగా ప్రత్యేక పూజలు చేసి ఆటల పాటలతో సంగీతం, డప్పులు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తున్నారు. ఆదేవిధంగా స్నేహ భావం, కలివిడి తత్వంతో దండారిలు ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి రాక పోకలు చేస్తు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా దండారిలకు గ్రామస్థులు గౌరవంగా వారికి ఆతిథ్యమిస్తున్నారు. మండలంలోని జామ్ని గ్రామానికి చెందిన దండారి బృందం పవర్ గూడకు తరలి వచ్చింది. రాత్రంతా ఆటల పాటలతో వారు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామస్థులు అనక రాంజీ, అనక హన్మంతు, తోడ్సం గంగారాం, తోడ్సం రాజేందర్, తోడ్సం జంగు, ఉయిక శ్రీనివాస్, ఉయిక జ్ఞానేశ్వర్, అనక రాంశాశావ్, మడావి హన్మంతు, కనక భీంరావ్, ఆత్రం బళిరాం తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఉషేగాంలో శుక్రవారం దండారి ఉత్సవాల్లో భాగంగా ఆదివాసీలు దేవతకు సాంప్రదాయం ప్రకారం పెద్దలు, పిల్లలు కను బొమ్మ, తల వెంట్రుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో దండారి సబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కుంర భగ్వంత్‌రావ్, మాజీ సర్పంచ్ ఉయిక రమాకాంత్, ఎస్సీఈఅర్పీ ఉయిక శంకర్ గ్రామ పటేల్, దేవారి, గ్రామస్థులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం




**ఆసిఫాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బీసీలకు 43 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ చలో రాజ్‌భవన్ సందర్భంగా సీపీఎం నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం సీపీఎం నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం తీసుకు వచ్చిన జీవో 9ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతిస్తుంటే మరి ఇప్పుడు ఈ రిజర్వేషన్‌ను ఎవరు అడ్డుకుంటున్నారో ప్రజలు, బీసీలు ఆలోచించాల న్నారు. బీసీ రిజర్వేషన్ అమలుకై శుక్రవారం శాంతియుతంగా చలో రాజ్‌భవన్ నిర్వహిస్తుంటే నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని చెప్పారు. చాలా మంది నాయకులకు దెబ్బలు తగిలాయని ఇది చాలా దారుణమన్నారు. శుక్రవారం నిర్వహించే రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.కార్యక్రమంలో శ్రీనివాస్, దినకర్, కార్తీక్, రాజేందర్, కృష్ణమాచారి పాల్గొన్నారు.



### జైనూర్ డివిజన్ క్రీడా

## ఉత్సవాలు ప్రారంభం

**జైనూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్-(యూ) మండలం, కోహినూర్ కే, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల -బాలికల..అక్టోబర్ 17: నిర్వహించిన. జైనూర్ డివిజన్‌లో క్రీడా ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా క్రీడా అధికారి మడవి శేక్కు ప్రారంబించారు. విద్యార్థులచే మర్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనాలు స్వీకరించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన, హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్చన్ చిత్రపటానికి పూలమాలలు వేసి క్రీడా జెండాను ఊపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రీడోత్సవాలు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే ట్రైబల్ మీట్ లో భాగంగా నిర్వహించబడుతున్నాయి. డివిజన్, జోనల్, రాష్ట్ర స్థాయిల్లో జరుగుతున్న ఈ క్రీడల ఉద్దేశ్యం ు గ్రామాల స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఆటగాళ్లను తీర్చిదిద్దడం మా లక్ష్యమని ఈ సందర్భంగా మడవి శేక్కు మాట్లాడారు. మా లక్ష్యమని "విద్యతోపాటు విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతో అవసరం. కార్యక్రమానికి జైనూర్ డివిజన్ పాఠశాలల హెడ్ మాస్టర్లు..పార్వతి,అనిత, భీమ్ రావ్, రాంబాయి, నాందేవ్,రాంచందర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డివిజన్ స్థాయి క్రీడాలను నిర్వహించిన ఫిజికల్ డైరెక్టర్లు బిక్కు, వినోద్, చొక్కా రావ్,వెంకటేశ్వర్ రావ్, వనిత, అరవింద్, సుందర్ సింగ్, జల్పత్, గోకుల్, ఈశ్వర్, నాగోరావ్, సురేష్, శ్రీనివాస్, సంగీత, ధర్మరావ్, డిప్యూటీ వార్డెన్ భాగ్య లక్ష్మి, తదితరులు సైతం పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌ను కేంద్రం ఆమోదించాలి

**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బీసీలకు మేలు చేసే 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని సీపీఎం జన్నారం మండల కార్యదర్శి, ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు పోతు విజయశంకర్ డిమాండ్ చేశారు. బీసీల రిజర్వేషన్ అమలు చేయాలని, చలో రాజ్ భవన్ సందర్భంగా సీపీఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ రహదారిపై ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, రాజన్న పాల్గొన్నారు.



# రీ రిలీజ్‌తో 100 కోట్ల టార్గెట్



'బాహుబలి'.. కేవలం సినిమా కాదు, ఒక ఎమోషన్. పదేళ్ల క్రితం భారతీయ సినిమా రికార్డుల తలరాతను మార్చిన ఈ అద్భుతం, ఇప్పుడు 'ది ఎపిక్'గా రీ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. అయితే ఇది మామూలు రీ రిలీజ్ కాదు, ఆల్ టైమ్ రికార్డులను సెట్ చేసేలా కనిపిస్తోంది. ముఖ్యంగా యూఎస్ఏలో విడుదలకి 12 రోజుల ముందే ప్రీమియర్ బుకింగ్స్‌తో సృష్టిస్తున్న సంచలనం చూసి, ట్రేడ్ పండితులు సైతం షాక్ అవుతున్నారు. యూఎస్ఏ బాక్సాఫీస్ వద్ద 'బాహుబలి: ది ఎపిక్' ప్రీమియర్ల హవా మామూలుగా లేదు. కేవలం ప్రీమియర్ బుకింగ్స్‌తోనే ఈ చిత్రం $100K (సుమారు రూ.84 లక్షలు) మార్క్‌ను దాటేసింది. ఇది రీ రిలీజ్‌ల చరిత్రలోనే ఒక సరికొత్త రికార్డు. మెగాస్టార్ 'ఇంద్ర' ($65K), పవన్ కళ్యాణ్ 'గబ్బర్ సింగ్' ($59K), మహేష్ బాబు 'ఖలేజా' ($58K) వంటి చిత్రాల లైఫ్ టైమ్ రీ రిలీజ్ గ్రాస్‌ను, 'బాహుబలి' కేవలం ప్రీమియర్లతోనే క్రాస్ చేసేసింది. ఈ ట్రెండ్ చూశాకే ఒక కొత్త చర్చ మొదలైంది. ఫ్యాన్స్, ట్రేడ్ వర్గాల్లో ఇప్పుడు ఒకే మాట వినిపిస్తోంది. "భారతీయ సినిమా చరిత్రలో రీ రిలీజ్‌లో 100 కోట్లు వసూలు చేసిన మొదటి చిత్రంగా 'బాహుబలి: ది ఎపిక్' నిలుస్తుందా?" ఈ ప్రశ్న వినడానికి చాలా ఎగ్జయిటింగ్‌గా, కాస్త అతిశయోక్తిగా అనిపించినా, ప్రస్తుత బజ్ చూస్తుంటే అసాధ్యమని కొట్టిపారేయలేం. ఒకవేళ ఇది నిజంగా జరిగితే, అది రీ రిలీజ్ మార్కెట్‌కే ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుంది. ఈ నమ్మకం వెనుక కొన్ని బలమైన కారణాలు ఉన్నాయి. ఇది కేవలం పాత సినిమాను మళ్లీ వేయడం కాదు. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలను జోడించి, 3 గంటల 44 నిమిషాల నిడివితో ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌గా అందిస్తున్నారు. 'RRR' తర్వాత రాజమౌళికి గ్లోబల్‌గా పెరిగిన బ్రాండ్ ఇమేజ్, ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ ఈ సినిమాకు అతిపెద్ద ప్లస్ పాయింట్స్. అయితే, ఈ 100 కోట్ల టార్గెట్ అంత సులభం కాదు. దాదాపు నాలుగు గంటల నిడివి ప్రేక్షకుడి సహనానికి పెద్ద పరీక్ష. సినిమాను ఇప్పటికే టీవీల్లో, ఓటీటీలో బాగా చూసిన ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడం ఒక సవాల్. ప్రీమియర్ల హవా తర్వాత కూడా అదే ఊపును కొనసాగించడం చాలా ముఖ్యం. లాంగ్ రన్ నిలబడితేనే ఈ ఫీట్ సాధ్యమవుతుంది. ఏది ఏమైనా, 100 కోట్లు అనేది చాలా పెద్ద టార్గెట్. కానీ, రికార్డులు బ్రేక్ చేయడానికే ఉన్నాయని నమ్మే రాజమౌళి, ప్రభాస్ కాంబోలో వస్తున్న సినిమా కాబట్టి, దేనినీ కొట్టిపారేయలేం. అక్టోబర్ 31న అసలు మ్యాజిక్ మొదలవుతుంది. ఏది ఏమైనా ఈ సినిమా ఆ మార్క్‌ను అందుకున్నా, అందుకోకపోయినా.. తప్పకుండా ఒక కొత్త ట్రెండ్ అయితే సెట్ చేస్తుందని అంటున్నారు.





# ఎల్లమ్మ మూవీ హీరోగా దేవీ శ్రీ ప్రసాద్?

వేణు దర్శకత్వంలో వచ్చిన బలగం మూవీ బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అయితే తన తర్వాత చిత్రం ఎల్లమ్మ మూవీ కోసం వేణు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాను ఎప్పుడో చిత్ర యూనిట్ ప్రకటించినా.. హీరో మాత్రం ఇంకా కన్ఫర్మ్ కాలేదు. ఇది వరకే నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి హీరోలను సంప్రదించారు. హీరో నానికి ఎల్లమ్మ కథ నచ్చినా చేతిలో ఉన్న ప్రాజెక్ట్స్ పూర్తి చేసిన తర్వాత చేద్దామని అనడంతో నితిన్ దగ్గరకు కథ వెళ్లింది. కానీ నితిన్ ఇటీవల నటించిన తమ్ముడు మూవీ ఫ్లాప్ అయ్యింది. దీంతో ఈ సినిమా కథ మళ్లీ వేరే హీరో దగ్గరకు వెళ్లింది. తమిళ హీరో కార్తీ, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇలా వెళ్లింది. కానీ ఫిక్స్ కాలేదు. అయితే ఇప్పుడు ఎల్లమ్మ మూవీకి హీరోగా మ్యూజిక్ డైరెక్టర్ దేవీశ్రీ ప్రసాద్ ఫిక్స్ అయినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. పదేళ్ల క్రితమే దేవీ శ్రీ ప్రసాద్ హీరోగా ఎంట్రీ ఇవ్వాలని అనుకున్నారు. కానీ కుదరలేదు. అయితే ఎల్లమ్మ సినిమాతో దేవీశ్రీ ప్రసాద్ హీరోగా తెరపై కనిపించనున్నారు. బలగం మూవీకి నిర్మాతగా వ్యవహరించిన దిల్ రాజు.. ఎల్లమ్మ మూవీకి నిర్మాతగా వ్యవహరించనున్నారు. దేవీశ్రీకి జోడీగా కీర్తి సురేష్ ను హీరోయిన్‌గా ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమాకు దేవీశ్రీకి రూ.5 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకోనున్నట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఈసారి అంచనా తప్పదు!



సినీ ప్రయాణాన్ని తాను పరిపూర్ణంగా ఆస్వాదిస్తున్నానని, జయాపజయాల గురించి ఆలోచించకుండా నటిగా పరిణితి చెందడంపైనే దృష్టి పెట్టానని చెప్పింది పూజాహెగ్డే.

దక్షిణాదిలో అగ్రనాయికగా పేరు తెచ్చుకున్న ఈ భామకు గత కొన్నేళ్లుగా వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో కెరీర్ కమ్‌బ్యాక్ సినిమా కోసం ఎదురుచూస్తున్నది. ప్రస్తుతం ఆమె చేతిలో జననాయగన్, కాంచన -4 వంటి భారీ ప్రాజెక్టులున్నాయి. ఇటీవలే పూజాహెగ్డే పుట్టినరోజుని జరుపుకుంది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కెరీర్‌పై ధీమా వ్యక్తం చేసింది.

కెరీర్ ఆరంభంలోనే పరాజయాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొన్నానని, ఆ తర్వాత వరుస విజయాలతో స్టార్‌డమ్‌ను సంపాదించుకున్నానని చెప్పింది. 'ఒక్కోసారి మనం ఎన్ని ప్రయత్నాలు చేసినా విజయాలు దక్కవు. అయితే ఫెయిల్యూర్స్‌కి నేనెప్పుడూ కుంగిపోను. ప్రస్తుతం చేస్తున్న సినిమాలపై గట్టి నమ్మకంతో ఉన్నాను. ఈసారి మాత్రం నా అంచనాలు తప్పవు. మళ్లీ తిరిగి పూర్వ వైభవాన్ని సాధిస్తానని నమ్మకం ఉంది' అని చెప్పింది.

# మాస్ జాతరతో రవితేజ మిషన్ స్టార్ట్..



మాస్ మహారాజా రవితేజ మళ్లీ మాస్ ట్రాక్‌లోకి రావడానికి సిద్ధమయ్యాడు. ఈ నెల అక్టోబర్ 31న విడుదల కానున్న ఆయన 75వ చిత్రం 'మాస్ జాతర' తర్వాత వరుసగా మూడు కొత్త సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఒక్కో సినిమా వేర్వేరు జానర్‌లో ఉండటంతో, ఈసారి రవితేజ కెరీర్‌ను రీబూట్ చేసే సిరీస్ ఇదే అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు. 'ధమాకా' తర్వాత మరోసారి శ్రీలీలతో జోడీ కట్టిన రవితేజ, ఈసారి కూడా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి రెడీ అవుతున్నారు. భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్లు మంచి రెస్పాన్స్ అందుకుంటున్నాయి. రవితేజ మార్క్ మాస్ యాక్షన్, ఎనర్జీతో కూడిన ఎంటర్‌టైనర్‌గా ఇది నిలిచే అవకాశం ఉంది. 'నేను శైలజ', 'రెడ్' వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తున్న 76వ సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇందులో ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్పెయిన్‌లో షూటింగ్ జరుగుతున్న ఈ చిత్రానికి మొదట 'అనార్కలి' అనే టైటిల్ పరిశీలించగా, చివరికి ఈ పేరునే ఫైనల్ చేసినట్లు సమాచారం. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి 2026లో విడుదల కానుంది. 77వ ప్రాజెక్ట్ కోసం రవితేజ 'నిన్ను కోరి', 'మజిలీ', 'ఖుషీ' దర్శకుడు శివ నిర్వాణతో జట్టుకట్టనున్నారు. ఇది ఓ థ్రిల్లర్ డ్రామా జానర్‌లో తెరకెక్కనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రవితేజ తన వయసుకు తగ్గ సీరియస్, ఇంటెన్స్ పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. రవితేజ 78వ ప్రాజెక్ట్‌గా కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించే ఓ సూపర్ హీరో కాన్సెప్ట్ మూవీ ప్లాన్ చేశారు. 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో పేరు తెచ్చుకున్న కళ్యాణ్ శంకర్‌కు ఇది మరో డిఫరెంట్ ప్రాజెక్ట్ కానుంది. సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. అయితే రవితేజ నుండి రానున్న నాలుగు సినిమాలు నాలుగు డిఫరంట్ జానర్స్‌లో రూపొందుతున్నాయి. 'మాస్ జాతర' – పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్, 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' – ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా, శివ నిర్వాణ మూవీ – థ్రిల్లర్ డ్రామా, కళ్యాణ్ శంకర్ మూవీ సూపర్ హీరో కాన్సెప్ట్. ఈ నాలుగు సినిమాలతో రవితేజ మరోసారి సక్సెస్ ట్రాక్‌లోకి ఎంటర్ అవుతాడా లేదా అనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. 'వాల్తేరు వీరయ్య' తర్వాత సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజ ఇప్పుడు డిఫరెంట్ సినిమాలతో అలరించనున్నాడు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ డేవిడ్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, ఏఈవోలు, పీఏసీఎస్ కార్యదర్శులు, ఐకేపీ ఏపీఎంలు, సీసీలు, వీఓఏలతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు. జిల్లాలో సుమారు 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. దాదాపు 30 వేల టన్నుల ధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 24 తేదీలోగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 40 కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధరగా నిర్ణయించారని అన్నారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించడం జరుగు తుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేలా వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వెంకటి, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్ పాల్గొన్నారు.

# దీపావళి ఆఫర్లతో జర జాగ్రత్త

## బెల్లంపల్లి ఒకటవ టౌన్ ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్

**బెల్లంపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**



దీపావళి పండుగ సందర్భంగా "స్పెషల్ ఆఫర్"ల పేరుతో సైబర్ మోసగాళ్లు సోషల్ మీడియా, వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా నకిలీ వెబ్‌సైట్లు, లింకులు పంపి ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ లింక్‌ల ద్వారా షాపింగ్ ఆఫర్లు, లాటరీలు, గిఫ్ట్ కూపన్లు వంటి ప్రలోభాలు చూపి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి ఫేక్ లింక్‌లు లేదా వెబ్‌సైట్లలో మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు ఇవ్వకూడదని 1 టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నివేదిక ప్రకారం, అక్టోబర్ 1 నుండి తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 390 మంది బాధితులు ఈ రకమైన మోసాలకు గురై రూ. 8.5 లక్షలు కోల్పోయారని తెలిపారు.

## కార్యకర్తల నిర్ణయం మేరకే

# డీసీసీ అధ్యక్షుడి ఎంపిక

**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
డీసీసీల నియామక ప్రక్రియలో భాగంగా కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ జిల్లాలో శుక్రవారం పర్యటించారు. డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అజయ్ సింగ్ తెలిపారు. కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత గౌరవం ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంది శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు తదితరులున్నారు.



# మధుకర్ మృతికి కారణమైన నిందితులను అరెస్టు చేయాలి




**బెల్లంపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల బిజెపి అధ్యక్షులు, ఏట మధుకర్, కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపులతో, సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుని ఎనిమిది రోజులు గడుస్తున్న, నిందితులను శుక్రవారం వరకు అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, జిల్లా ఉపాధ్యక్షులు పులుగం తిరుపతి,లు డిమాండు చేశారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ (టేకుల బస్తి)లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఏట మధుకర్ మృతికి బాధ్యులైన నిందితులను కాపాడేందుకు పోలీసులు కృషి చేస్తున్నారని, ఏట మధుకర్ మృతికి కారకులైన వారిని అరెస్టు చేసి కేసులు నమోదు చేసి శిక్షించాలని, చెబుతూనే, ఎమ్మెల్యే గడ్డం వినోద్ తన ఫామ్ హౌస్ లో వారిని ఉంచి కాపాడుతున్నారని, కేసును నీరుగార్చేందుకు, కృషిచేస్తున్నారని అన్నారు. నీతి, నిజాయితీగా పనిచేస్తున్న ఎమ్మెల్యే, మృతికి కారకులైన కాంగ్రెస్ పార్టీ నాయకులను పార్టీ నుండి బహిష్కరించాలని, నీతి నిజాయితీని నిరూపించుకోవాలంటే, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఏట మధుకర్ కుటుంబ సభ్యులకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని, ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోయల్ గారు గోవర్ధన్, శనిగారపు శ్రావణ్. నర్సింగ్, కల్లపల్లి నవీన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలం

## బీఆర్ఎస్ పార్టీ నిర్మల్ నియోజక ఇంచార్జీ రామ్ కిషన్ రెడ్డి



**సారంగాపూర్,అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీ బలం అని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కొరిపెల్లి రామ్ కిషన్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవి శంకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి హాజరై కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి కార్యకర్త కష్టపడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చలేదు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జిల్లా నాయకులు మరుగొండ రాము, డాక్టర్ సుభాష్ రావు. జీవన్ రావు, మధుకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, భోజన్న,లక్ష్మణ్, గంగాధర్, ప్రవీణ్, రాజన్న, దత్తురాం, గజేందర్, గంగన్న, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, రాజేశ్వర్, సతీష్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ ప్రహల్లధ్, బద్రి నారాయణ, సతీష్, గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీసీలకు రిజర్వేషన్ ఇచ్చాకే

# స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మున్నూరు కాపు సంఘం జన్నారం పట్టణ అధ్యక్షుడు లెక్కల మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ఇచ్చిన హామీ ప్రకారం తప్పకుండా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీ సంఘాలు తలపెట్టిన బందుకు మున్నూరు కాపు సంఘం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు కస్తూరి భూమన్న, అధ్యక్షులు లెక్కల మల్లయ్య, ఉపాధ్యక్షులు బొడ్డు రామన్న, భూతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అప్పాల జలపతి, కోశాధికారి పూదరి నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపి సత్యనారాయణ, ముఖ్య సలహాదారు నీరటి నర్సయ్య, కృష్ణవేణి స్కూల్స్ అధినేత కస్తూరి సతీష్, మండల ప్రచార కార్యదర్శి మారుతి సతీష్, పట్టణ సహాయ కార్యదర్శి అన్నము నరసయ్య పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని రబింద్ర పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముథోల్ లోని రబింద్ర పాఠశాలలో ప్రార్థన సమయంలో విద్యార్థులచే స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అపరిశుభ్రమైన పరిసరాలతో వివిధ రకాల వ్యాధులకు గురి అవుతామని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్గిఉండాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మన్ భీంరావ్ దేశాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల హాజరుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కెరమెరి, జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్, తిర్యాణి జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాలలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల సముదాయం పరిధిలోని పాఠశాలలలో విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల గైర్హాజరుపై ఉపాధ్యాయులతో సమీక్షించాలని, కొన్ని పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా నమోదవుతున్నందున ఆయా పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందిస్తూ వార్షిక పరీక్షలకు ఇప్పటినుండి సన్నద్ధం చేయాలని తెలిపారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను



గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగు నీటినివిద్యార్థులకు అందించాలని తెలిపారు.

# ఎంబిబిఎస్‌లో సీటు పొందిన కుమారి తనీషా ముదిరాజుకు సన్మానం

**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పట్టణ ముదిరాజ్ సంఘం మాజీ కార్యదర్శి , ప్రముఖ బంగారం వ్యాపారి ఒరగంటి శ్రీనివాస్ ముదిరాజ్ దంపతుల కుమార్తె ఒరగంటి తనీషా ముదిరాజ్ ఎంబిబిఎస్‌లో ఉచితంగా సీటు పొందడంపై ఆ యా ముదిరాజ్ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి ఈ మేరకు శుక్రవారం స్థానిక కోలిపూరలోని వారి స్వగృహంలో పలు వురు ముదిరాజ్ సంఘాల నేతలు ఆమెను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘాల నేతలు మా ట్లాడుతూ కుమారి తనీషాముదిరాజ్ భావితరాలకు ఆదర్శం గా నిలవాలని కోరారు రిజర్వేషన్లు అనుకూలంగా లేకపోయి నప్పటికీ కామారెడ్డి మెడికల్ కాలేజీలో ఉచితంగా సీటు పొం దడం ఎంతో గొప్ప విషయమని వారు పేర్కొన్నారు మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో అఖిల భారత కోలీస్ సమా జ్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్, మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేంద్ర శివయ్య ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం జిల్లా అధ్య క్షులు దార్ల శ్రీనివాస్ ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చా గంటి భగ వంద్లు ముదిరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు పులినాగేష్ ముదిరాజ్ , పట్టణ మాజీ అధ్యక్షులు బాసెన్ నర్సింగ్ ముదిరాజ్ పట్టణ మాజీ కోశాధి కారి ఇంద్ల భూమన్న ముదిరాజ్ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి ఈగలపోచన్న ముదిరాజ్ ,సంఘం నాయకులు గం గాధరీ గంగన్న ముదిరాజ్, ఉద్యోగుల సంఘం నాయకులు వన్యబోయిన చిన్నయ్య ముదిరాజ్,మందుల దాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు రఘు పాల్గొని కుమారి తనీష్ ముదిరాజ్‌ను కన్న తల్లిదండ్రులను అభినందించారు.





## ప్రజాసేవ కోసం నిరంతరం కృషి

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ముథోల్ అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ప్రజల సేవ కోసం నిరంతరం పనిచేస్తున్నాని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ముథోల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ్ లక్ష్మి,షాదిముబారక్, 88 చెక్కు లను లబ్ది దారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికై నుండి ఏడూ సార్లు కళ్యాణ్ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చెయటం జరిగింది అని గుర్తు చేశారు. పెం డింగ్లో ఉన్న మిగతా చెక్కులను త్వరలో లబ్ధిదారులకు అందజేయునున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజ వర్గంలోని ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానాని అన్నా రు. దీపావళి తర్వాత సోయా, మొక్క జొన్న, కొను గోలు కేంద్రాలను ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, తహశీల్దార్ శ్రీలత, నాయబ్ తహశీల్దార్ తెలంగ్ రావ్, ఆర్ఐ నారాయణ రావు పటేల్, బిజేపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు గంట శ్రీనివాస్, సతీష్ రెడ్డి, పోతన్న, దత్తాద్రి, పోతన్న, రమేష్, లక్ష్మినారాయణ, జీవన్, మోహన్, సాయినాథ్, కిష్టయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్లలో తనిఖీలు



**బెల్లంపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీ నిర్వహించారు. పట్టణంలోని అతిథి రెస్టారెంట్, రాయల్ అండ్ బార్ అండ్ రెస్టారెంట్, శ్రావణ్ గ్రాండ్ రెస్టారెంట్లలో తనిఖీలు చేసి కల్తీ ఆహార పదార్థాలను గుర్తించారు. కల్తీ ఆహార పదార్థాలు కలిగి ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులకు ఒక్కొక్కరికి రూ పదివేల జరిమానా విధించారు. వీటికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సులను రద్దు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తెలిపారు.

## గంజాయి మొక్కలు స్వాధీనం

**ఉట్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వంకతుమ్మ గ్రామంలో శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించి గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసారు. వెట్టి భీంరావు నుంచి 47 మొక్కలు, గేడం విట్టల్ 4 మొక్కలు ఆత్రం బారిక్ రావు నుంచి 8 మొక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## అసైన్డ్ భూముల్లో అక్రమాల తొలగింపు

### ఆక్రమణలపై మున్సిపల్ రెవెన్యూ శాఖ అధికారుల కొరడా
### కోట్ల విలువ చేసే భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు

**నిర్మల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఆవరించి ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమించు కుంది నిర్మాణాలు చేపట్టగా శుక్ర వారం రెవిన్యూ మున్సిపల్ శాఖ అధికారులు వాటిని కూల్చి వేశారు. జిల్లా కేంద్రంలోని దివ్య నగర్ అయ్యప్ప హరిహర క్షేత్రం దివ్య గార్డెన్ మెడికల్ కళాశాల అనుకుని ఉన్న సర్వే నెంబర్ 534 లోని సుమారు ఐదు ఎకరాల భూమిని నిర్మల్ పట్టణంలో చెందిన ఒక రాజకీయ నేత ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదులు రావడంతో అధికారులు ఈ చర్యలకు తీసుకు న్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములను మొదటగా పార్కింగ్ స్థలంగా ఏర్పాటు చేసుకున్న ఓ నేత ఆ తర్వాత చుట్టూ ప్రహరీ గోడ ఇతర వెంచర్లు ఏర్పాటు చేయడంతో ఇటీవలే కొందరు నిర్మల్ ఎమ్మె ల్యే మహేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ అభిలాష అభిన వకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. పట్టణంలో అనుకొని ఉన్న ఈ స్థలం కోట్ల రూపాయల విలువ చేసే స్థలం కావడంతో దీనిపై విచారణ జరిపిన అధికారులు అది ప్రభుత్వ అసై న్మెంట్ భూమిగా గుర్తించి శుక్రవారం రెవెన్యూ మున్సిపల్ శాఖ అధికారులు అక్రమాలను తొలగించారు. జెసిబిల సాయంతో ప్రహరీ గోడను కూల్చివేసి స్థలంలో ఏర్పాటుచేసిన సిమెంటు ఇటుక దిమ్మలను తొలగించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సదరు నేత అక్కడికి చేరుకొని అధికారులతో భూమి విషయంలో మాట్లాడినప్పటికీ దానికి సంబంధించిన రికార్డు లేవకపోవడంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నిర్మల్ అర్బన్ తాసిల్దార్ రాజు తెలిపారు. ఆక్రమించుకున్న భూమి ప్రభు త్వం సాధన చేసుకొని చుట్టూ కంచ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.



## బీసీలపై ఇరు పార్టీలకు చిత్తశుద్ధి లేదు



### బీసీల ఆత్మగౌరవంతో ఆడుకుంటున్న బడే బాయ్ చోటే బాయ్
### పీఎం మోదీ... సీఎం రేవంత్ రెడ్డిలపై మాజీ మంత్రి రామన్న ధ్వజం

**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ రాజకీయ లబ్ది కోసం బీసీ లను వాడుకుంటూన్నాయని, రిజర్వేషన్లపై రెండు పార్టీల కు ఏమాత్రం చిత్తశుద్ది లేదని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న మండిపడ్డారు. శు క్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీల రిజర్వేషన్ల విషయంలో కేం ద్రంలోని బడే బాయ్ ప్రధాని మోడీ, రాష్ట్రంలోని చోటా బాయ్ సీఎం రేవంత్ రెడ్డి బీసీ ల ఆత్మగౌరవంతో ఆడుకుంటున్నారని మం డిపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయన్నారు. రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని అమలు చేయడంలో విఫలమై, బంద్‌కు మద్దతు ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అటు బీజేపీ పార్టీ ఎంపీలు ఏ రోజైనా రిజర్వేషన్ల అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారా అని ప్రశ్నించారు. బీసీ జేఏసీ బంద్‌కు బీ.ఆర్.ఎస్ పార్టీ మద్దతు తెలుపుతుందన్న వెల్లడించారు. బంద్ విజయవం తం చేయ్యేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు యాసం నర్సింగరావు, మెట్టు ప్రహ్లాద్, ఇజ్జగిరి నారాయణ సాజిద్దీన్, పందిరి భూ మన్న, వేణు గోపాల్ యాదవ్, కొండ గణే ష్, విట్టల్, సతీష్, దేవదాస్, కలీం, సూర్యకాంత్, ఖాదీర్, ఆలం పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల సాధన సమితి పోరాటాలు ఉధృతం చేస్తాం



**ఖానాపూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఖానాపూర్ పట్టణంలోనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ, పోరాటం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధన జేఏసీ కమిటీ పోరాటాలు ఉధృతం చేస్తామని ఆ కమిటీ కన్వీనర్ నందిరామయ్య హెచ్చరించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో తాము దశల వారి ఉద్యమాలు చేయగా నాయకులు, జిల్లా కలెక్టర్ ఖా నాపూర్ పట్టణంలోని 110 ఎకరాల్లో స్థలం ఎంత ఉందో సర్వే చేసి పూర్తిస్థాయి నివేదిక ఇస్తామని తెలిపినప్పటికీ తా త్సారం చేస్తూ ఖానాపూర్లో నిర్మించాల్సిన పాఠశాలను నియోజ కవర్గంలోని ఉట్నూరు మండలానికి తరలించుకుపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా నాయకులు ఖానాపూర్, కడం, పెంబి, దస్తురాబాద్, మండలాల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని పాఠశాలను ఖానాపూర్ లోనే నిర్మించాలని లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ కమిటీ గౌరవాధ్యక్షులు సాగి లక్ష్మణరావు, కో కన్వీనర్లు ఆకుల శ్రీనివాస్, కొండాడి గంగారావు, బిసి రాజ న్న, ప్రధాన కార్యదర్శి కాశ వేణి ప్రణయ్, కోశాధికారి నారాయణ, ముఖ్య సలహాదారులు సురేష్, బీసీ రమేష్, ఉపేందర్, రవీందర్ ,మేసా సతీష్, పిట్టల భూమన్న, బుట్టి రాజ్ కుమార్ ,బి వర్మ, తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి కలిసిన ఎంపీ నగేష్

**ఆదిలాబాద్:** కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఆది లాబాద్ పార్లమెంటు సభ్యుడు నగేశ్ ఢిల్లీలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్-కిన్వట్‌కు రోడ్డు అను సంధానం, పలు అభివృద్ధి పనుల మంజూరు అం శాలపై చర్చించినట్లు నగేష్ వెల్లడించారు. ఈ మేరకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.



## మెరుగైన వైద్యసేవలందించాలి

**కాగజ్‌నగర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీనియర్ సిటిజెన్లకు మెరుగైన వైద్య సేవలందించాల సీనియర్ సిటిజెన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, సంచార వైద్య వాహనాల ద్వారా లేవలేని స్థితిలో ఉన్న వారి ఇంటివద్దకే వెళ్ళి వైద్య సేవలందించాలన్నారు. ఈ సౌకర్యాలు ప్రతి సీనియర్ సిటిజెన్ ఉపయోగించుకోవాలని కోరారు. చాలా మందికి ఈ సౌకర్యం తెలియక చాలా అవస్థలు పడుతున్నారని తెలియజేశారు. వైద్య సిబ్బంది కూడా సీనియర్ సిటిజెన్లకు సహకరించగలరని ప్రత్యేకంగా కోరారు.

**Special Story On Adivasi's Dandari Festival Celebrations**



# ఆదివాసీ గూడేల్లో గుస్సాడీ సందడి

- బలిదానంతో దండారి మొదలు
- ప్రత్యేక వేషాధారణలు
- ఏత్మాసూర్ దేవతలకు ప్రత్యేక పూజలు
- గుడిరేవు వద్ద పద్మల్‌పూరీ కాకో ఆలయం
- భోగి పూజలతో గోండు గూడేల్లో గుస్సాడీల వేడుక
- ఇంద్రాదేవికి ప్రత్యేక పూజలు
- ఇతర గ్రామాల గుస్సాడీలకు అథిత్యం
- గుస్సాడీ వేషాలు..థింసా నృత్యాలు
- నువ్వుల నూనెతో పూజలు
- కొలబోడితో దండారి ముగింపు
- ఆదివాసీ గోండు గిరిజనుల పవిత్రమైన పండగ







**ఇంద్రవెల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఆదివాసుల జిల్లాగా పేరుపొందిన ఆదిలాబాద్ జిల్లాలో అడవి బిడ్డల సంస్కృతి సంప్రదాయాలు అందరికన్నా భిన్నంగా ఉంటాయి. ప్రతి ఏటా దీపావళి సందర్భంగా ఆదివాసీ గ్రామాల్లో దండారీ ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దీపావళికి 8 రోజుల ముందు అన్ని గోండు, కొలాం గూడేలలో దండారీ ఉత్సవాలను పురస్కరించుకొని తమ తమ గ్రామ పటేల్ ఇంటి ఆవరణలో రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య అలంకరణలు చేసి ముస్తాబు చేస్తారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీలు ఏత్మాసూర్ పేన్ దేవతలకు భోగి పూజలు నిర్వహించి దండారీ ఉత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఇంద్రవెల్లి మండలంలోని డోంగర్ గావ్ గ్రామంలో ఏత్మసూర్ పేన్ దేవతలను పటేల్ ఇంటి ఆవరణలో గుస్సాడీ టోపీలు, కోడాంగ్, డోల్, పెప్రే, సన్నాయిలు,తుడుం,డప్పులు, పాయిలీ, తబలాలను ఉంచి పూజలు నిర్వహించారు. గుస్సాడీలకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి,మొక్కులు చెల్లించుకున్నారు. ఊరిలోని చిన్న పెద్ద తేడాలు లేకుండా అందరూ ఉపవాసాలను పాటించారు.అనంతరం గుస్సాడీలు అయ్యే యువకులు కలసి కట్టుగా ఒకే పళ్లెంలో భోజనాలు చేశారు. దండారీ ఉత్సవాలను దీపావళి తర్వాత 3రోజుల వరకు నిర్వహించి, కొలబోడి పూజలతో ముగింపు పలుకుతారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ పెందూర్‌బాదు, అర్క సెడ్మారావ్, పెందూర్ భీంజీ, పెందూర్ రాము,మడావి లచ్చు, శేషనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఇంద్రదేవికి పూజలు చేసిన గుస్సాడీలు...**

ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఆదివాసుల ఆరాధ్య దైవం ఇంద్రదేవికి సిరికొండ నేరడిగొండ మండలాల గుస్సాడిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు. దండారి ఉత్సవాలలో భాగంగానే ఇంద్రదేవికి పూజలు నిర్వహిస్తామని తెలిపారు.











## సంస్కృతి సంప్రదాయాలు గొప్పవి : బాదు పటేల్



ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల గొప్పవని పేర్కొన్నారు. ప్రతి ఏటా దీపావళి కంటే 8రోజుల ముందు నుండి దండారి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. తరాలుగా వస్తున్న ఆచారాలను తూచ తప్పకుండా పాటిస్తున్నామన్నారు.

## దండారి ఉత్సవాలు ప్రత్యేక మైనవి : లచ్చు పటేల్



ఆదివాసీలకు దండారి ఉత్సవాలు అంటే చాలా ప్రత్యేకమైనవని, ఉత్సవాలను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ పవిత్రతతో, నియమనిష్టలతో ఉంటాం. దీపావళి వరకు ఉత్సవాలు నిర్వహిస్తాం








# ఆదివాసుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఆదివాసుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలం కొలాంగుడలో ఏర్పాటు చేసిన కొమురం సూరు 28వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై సూరు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ ఉద్యమంలో కొమురం భీమ్ తో కలిసి పోరాడిన వీర యోధుడు కొమురం సూరు అని, మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని తెలిపారు. ఆదివాసుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఇంద్రవెల్లిలో 3 రోజుల శిశువు మృతి చెందడం బాధాకరమని, ఆసుపత్రిలో కొలాం, గోండు ఆశా కార్యకర్తలను నియమించడం జరిగిందని, వీరు తమ పరిధిలోని ప్రతి గ్రామానికి వెళ్లి రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులు, గర్భిణులకు సకాలంలో తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై వివరిస్తారని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు కావలసిన వైద్య సేవలను అందించడం జరుగుతుందని, ఆదివాసి మహిళలు, కొలాం మహిళలలో రక్తహీనత సమస్యను అధిగమించేందుకు రాగి లడ్డు అందించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో 20 వేల మంది బాలికలు విద్య అభ్యసిస్తున్నారని, గత సంవత్సరం విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్ష చేయగా 4 గ్రాముల నుండి 8 గ్రాముల వరకు ఉంటుందని, 4 నెలలు పోషణ్ మిత్ర ద్వారా ఆదివాసి ఆహారమైన ఇప్పపువ్వు లడ్డు, మొరింగా రాగి జావా అందించడంతో పాటు ఆకుకూరలు అందించడం ద్వారా విద్యార్థినులలో హిమోగ్లోబిన్ శాతాన్ని 10 గ్రాములకు పెంపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో సదస్సులు నిర్వహించి ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా సిరికొండలో ఇస్తారాకుల మిషన్, దంతనపల్లిలో దాల్ మిల్ తొందరగా ప్రారంభించి మంచి ఆదాయాన్ని పొందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. యూనిట్లు మంజూరై ప్రారంభం కానీ గ్రామాలలో తొందరగా ప్రారంభించి ఆర్థికంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. దసరా సెలవులు అయిపోయి దండారి కార్యక్రమం నడుస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు నెల రోజుల పాటు పాఠశాలలకు గైర్హాజరు అయితే సంబంధిత సబ్జెక్టుల్లో వెనుకబడిపోతారని, తల్లిదండ్రులు వారి పిల్లలు ప్రతినిత్యం క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి ఒక్కరి జీవితంలో విద్య అత్యంత ఆవశ్యకమని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద పారామెడికల్ సిబ్బందిలో 100 శాతం పి వి టి జి లకు అందించడం జరిగిందని, ఉన్నత చదువులు అభ్యసించే ఆదివాసి పిల్లలకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్మన్ కుమ్ర ఈశ్వరి బాయి, రాష్ట్ర అధ్యక్షులు వసంత్, కడప సోనేరావు, కుడిమేత తిరుపతి, బొంత ఆశా రెడ్డి, భీమ్ రావు, కడప బాపురావు, కుమ్మర రాజు, మడవి రాజేశ్వర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల విజన్ 2030లో సంక్షేమాభివృద్ధి పథకాల అమలు




**ఆసిఫాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని గిరిజనుల సంక్షేమ అభివృద్ధి కోసం గిరిజన గ్రామాల విజన్ 2030 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్, దోత్రే అన్నారు. శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో గిరిజన అధికారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంపై నిర్వహించిన జాతీయ సదస్సుకు హాజరై మాట్లాడారు. గిరిజన గ్రామాల విజన్ 2030 లో భాగంగా గిరిజనులకు అన్ని రకాల సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకు, సమగ్ర అభివృద్ధి అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింబుగూడ ప్రాంతంలోని బహుళార్థక ప్రయోజన కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాంకిడి మండలం కిరిడి గ్రామపంచాయతీ పరిధిలోని లింబుగూడలో గిరిజనుల అభివృద్ధి కొరకు బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతుందని, ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా పీవీటీజీలకు వైద్యం, విద్య, పౌష్టిక ఆహారం అందిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి కుటుంబాలకు అధునాతన పరికరాలతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, 500 పైన గిరిజన కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. గిరిజన పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరాలను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించడం, ఉపాధి పొందేందుకు అవసరమైన శిక్షణను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల జీవితాలలో ఆధునికతకు స్థానం కల్పించడంతో పాటు సాంస్కృతిక కళలకు ప్రాధాన్యత అందించడం, జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. కుమ్రంభీం భీమ్ ఆసిఫాబాద్ ఆదివాసి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కల్పించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తున్నామన్నారు.

విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

9440977660, 9110718194


PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# బాసర చేరుకున్న శృంగేరి పీఠం జగద్గురు



**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

విజయ యాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి బాసర శ్రీ జ్ఞాన సరస్వతి క్షేత్రనికి చేరుకున్న దక్షిణామ్నాయ శృంగేరి పీఠం జగద్గురువు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామిని వ్యాస మందిరం నుండి అమ్మవారి ఆలయం వరకు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు,వేద పండితులు అధికారులు. అమ్మవారికి శృంగేరి పీఠం జగద్గురువు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఆదివాసీలకు ఆర్థిక చేయూత ఇవ్వడమే లక్ష్యం

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్వాహకులు జోగినిపల్లి

## వెదురు బొంగు సాగు పైలెట్ ప్రాజెక్టుకు

## మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి శ్రీకారం

**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటడమే కాకుండా ఆదివాసీ కళాకారుల అభివృద్ధికి చేయితనందించేలా అడవుల్లో కనుమరుగవుతున్న వెదురు బొంగుల సాగును పెంపొందించేలా ఈ పైలెట్ ప్రాజెక్టును ఆదిలాబాద్ జిల్లాలో మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా చాలెంజ్ నిర్వాహక గ్రీన్ ఇండియా చాలెంజ్ నిర్వాహకులు జోగినిపల్లి సంతోష్ రావు లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలోని మారుమూల ఆదివాసీ గూడెం మొలల గుట్ట గ్రామంలో ఈ పైలెట్ ప్రాజెక్టుకు మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ముందుగా ఆదివాసీలు తమ సంస్కృతి సాంప్రదాయాల నడుమ, గుస్సాడీ నృత్యాలతో అతిథులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం అదే గ్రామానికి రాంజీ పటేల్ తన 5 ఎకరాల భూమిని వెదురు బొంగుల సాగుకు విరాళంగా ఇవ్వడంతో పంట పొలాల్లోఈ హైలెట్ ప్రాజెక్టు ప్రారంబించి, వెదు రు బొంగు మొక్కలను నాటి నీరు పోశారు. సెల్ఫీ దిగుతూ గ్రీన్ ఇండి యా ఛాలెంజ్‌లో మరింత భాగస్వా మ్యం కావాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, నాయకు లు గంద్రత్ రమేష్, ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రళద్, సాజిదోద్దీన్, కనక రమణ, వేణు గోపాల్ యాద వ్, మలువురు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.